
# ప్రకాశిక

## గురజాడ సమగ్రసాహిత్య వ్యాససంకలనం





గౌరవ సంపాదకులు

రవీంద్రుడు గురజాడ

అరుణ గురజాడ

డా॥ కొవ్వలి గోపాలకృష్ణ

ప్రధాన సంపాదకులు

డా॥ టి. సత్యనారాయణ

పుల్లా రామాంజనేయులు

డా॥ ఎం. ప్రసాద్

డా॥ ఎం. గిరిబాబు

డా॥ పి.బి. సంజీవరావు

సంపాదకులు

డా॥ ఎం. రవికుమార్

డా॥ ఓ. సరస్వతి

శ్రీ జి. వేణు

శ్రీ పి. గోవిందరావు


VOLUME 2

ISBN : 978-93-87540-23-1

60. నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు 364
డా॥ పి. ఉష
61. అభ్యుదయ జాడ గురజాడ 370
మేకల రామస్వామి
62. వాడుక భాష రాజకీయాలు : గురుజాడ అప్పారావు 377
నందిగామ. నిర్మలకుమారి
63. సంఘ సంస్కర్త గురజాడ 382
కె.సతీష్ కుమార్
64. గురజాడ "దిద్దుబాటు" కాలం నాటి సామాజిక పరిస్థితులు 389
రామారావు గంజికుంట్ల
65. కన్యాశుల్కం నాటకం - స్త్రీ పాత్ర చిత్రణ 394
డా॥ చుక్కా యశోద
66. నేటికీ వన్నె తగ్గని వజ్రం 'కన్యాశుల్కం' 399
డా॥ పులపర్తి శ్రీనివాసరావు
67. ముత్యాల సరాలు - భాషా వైశిష్ట్యం 408
ఎస్. కిషన్
68. గురజాడ వారి దేశభక్తి సాహిత్య పరిశీలన 413
జె. తిరుపతి
69. గురజాడ కథలు - స్త్రీ జీవన చిత్రణ 420
ఎల్.ఉమా శిరీష
70. వైతాళికుడు గురజాడ 424
గండెల చంద్రశేఖర్
71. గురజాడ సాహిత్యం - సామాజిక స్పృహ 429
డా॥ పి. విజయకుమార్
72. గురజాడ రచనలు - సంఘ సంస్కరణ 436
షేక్. ఖాదర్ మస్తాన్
73. గురజాడ కన్యాశుల్కం - రచనా వైశిష్ట్యం 441
పోలిరెడ్డి నీలకంతం నాయుడు
74. నూతన కవిత్వానికి వెలుగుజాడ - గురజాడ 448
డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి
75. గురజాడ అప్పారావు - కన్యాశుల్కం నాటక సాహిత్యం 453
పందుల హంసమ్మ
76. గురజాడ సాహిత్యం - సమకాలీన సామాజిక దృక్పథం 455
డా॥ బశెట్టి ఉపేంద్ర
77. సమాజ చైతన్య ప్రదీప్త వాహికిగా గురజాడ ముత్యాలసరం ఛందస్సు 461
రేచర్ల శ్రీలక్ష్మి
78. గురజాడ అప్పారావు గారి ముత్యాల సరాలు : మానవతా విలువలు 464
ద్రాక్షాయణి మందువ
79. పాశ్చాత్య పలుకుబడుల తెలుగువారి తాజ్‌మహల్ కన్యాశుల్కం 466
రాజేంద్రప్రసాద్
80. కన్యాశుల్కం చిన్నపాత్రలు - సామాజిక ప్రతిబింబన 470
డా॥ డి. ప్రవీణ

 ISBN : 978-93-87540-23-1

## కన్యాశుల్కం చిన్నపాత్రలు - సామాజిక ప్రతిబింబన

**డా॥ డి. ప్రవీణ**
తెలుగు అధ్యాపకురాలు
డా॥ వి. యస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
విశాఖపట్నం

కన్యాశుల్కం నాటకం గురించి తెలియని ఆంధ్రుల లేరనుటలో అతిశయోక్తి లేదు. కన్యాశుల్కం నాటకం ఆనాటి సాంఘిక పరిస్థితులను భాషా శైలిని మనకు స్పష్టంగా చూపిస్తుంది. కన్యాశుల్కం నాటకం మీద అనేక పరిశోధనలు, చర్చలు జరిగాయి. ఈ నాటకంలో గూరజాడ అప్పారావు గారు ప్రతీపాత్ర ద్వారా ఆనాటి సాంఘిక పరిస్థితులను ప్రతిబింబించారు. నాటి కాలంలో గల మూఢ నమ్మకాలను, మత విశ్వాసాలను, సాంఘిక దురాచారాలను చిత్రికరించారు. దీనిలో ప్రతీపాత్రకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ప్రతీపాత్ర ద్వారా సమాజానికి ప్రత్యేకమైన సందేశం ఉంటుంది. సమాజంలో ఉండే విభిన్న వ్యక్తిత్వాలు ఈ నాటకంలో కనిపిస్తాయి. దీనిలో గిరీశం, వెంకటేశం, బుచ్చమ్మ, మధురవాణి, అగ్నిహూత్రావధానులు, సౌజన్యారావు పంతులు మైదలైన పెద్దపాత్రలతో పాటు సిద్ధాంతి, బైరాగి, హెడ్ కానిస్టేబుల్, పూజారి గవరయ్య, పోలిశెట్టి మొదలైన చిన్నపాత్రలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది.

సిద్ధాంతి : సిద్ధాంతి మాటకు లుబ్ధావధాన్లు, ఆ వూరి ప్రజలు ఎంతో విలువనిస్తారు. లుబ్ధావధాన్లకు సిద్ధాంతి మాటలతో ఆడ వేషంలో ఉన్న కరటక శాస్త్రి శిష్యుణ్ణి వివాహం చేసుకోవాలనే ఆశపుడుతుంది. సిద్ధాంతి ఆడ వేషంలో ఉన్న కరటక శాస్త్రి శిష్యుణ్ణి చూసి "భాగ్యలక్షణాలేం బట్టాయీ యీ పిల్లకి ! యింతకన్న అయిదోతనం అయిశ్వర్యం, సిరి, సంపదా గల పిల్ల దొరకదు. యిది సౌభాగ్య రేఖ, యిది ధనరేఖ" అంటూ వివరించడంతో లుబ్ధావదాన్లుకు తననే వివాహం చేసుకోవాలనుకుంటాడు. రామప్పంతులితో "శుభస్య శీఘ్రం" అని, "పోలిశెట్టి కూతురు ప్రసవం అవుతుంది, జాతకం రాయాలి" అని వెళ్ళిపోతాడు. అంటే ఆనాటి కాలంలో ప్రసవం వెంటనే జాతకం రాయించుకునేవారని, జాతకాలకు ఎక్కువ విలువనిచ్చేవారని తెలుస్తుంది. సిద్ధాంతి తన వీలును కూడా చూసుకొని ముహూర్తాలు నిర్ణయించడం కనిపిస్తుంది. లుబ్ధావధాన్ల వివాహ సమయంలో వివాహనికి సిద్ధం చేయమని శిష్యుడిని పంపినా, వాడు సిద్ధం చేయడు. అప్పుడు సిద్ధాంతి వచ్చి నాలుగ్ఘడియల పొద్దుకి పెట్టిన

 ISBN : 978-93-87540-23-1

ముహూర్తాన్ని తనకు అనుకులంగా నాలుగ్ఘడియల రాత్రికి మార్చేస్తాడు. లుబ్ధావధాన్లు రామప్పంతులు లేకుండా వివాహం కానిచ్చేస్తారా ? అంటే “పంతులుకా, మీకా పెళ్ళి ? జంక వోడక స్నానం కానీండి.” అంటూ వివాహం జరిపిస్తాడు. రామప్పంతులు వచ్చి కోపగించుకోగానే తన మాట కారి తనంతో బుట్టలో వేసుకుంటాడు. ఈ పాత్ర ద్వారా నాటి సామాన్య ప్రజలు పురోహితులకు ఎంత విలువను ఇచ్చారో తెలుస్తుంది. అలాగే ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని సమాజంలో కొందరు ఎలా తమ స్వార్థానికి దుర్వినియోగం చేసుకుంటున్నారో ఈ పాత్ర ద్వారా గురజాడ చూపారు.

బైరాగి : బైరాగి వట్టి మాయగాడు. తనకు అనేక సిద్ధులు ఉన్నాయని చెప్పాడు. రామన్న ఎక్కడి నుంచి వచ్చారనగానే కాశీ నుండి “ప్రాంత: కాలం గంగ సేవించి బయల్దేరాముురా” అంటాడు. ఇంకా “పవనం బంధించి వాయువేగం మీద వచ్చాముురా” అంటాడు. భోజనం గురించి అడిగినప్పుడు “పాలూ, పంచదారా, అరటి ఫలములు యీ ప్రకారం ఒక పక్షం ఫలహారం చేస్తాము. మరి పదిహేను రోజులు వాయు భక్షణ చేస్తాము” అంటాడు. దుకాణదారు వచ్చి తన దుకాణంలో తాగిన సారాకు బైరాగిని డబ్బు ఇమ్మని అడిగితే తాగింది తను కాదని తనలా వేషం వేసుకుని తిరుగుతున్న వేరొక వ్యక్తి అని, ఆ వ్యక్తి తనకు కూడా కనిపిస్తే “రాగి తెచ్చుకో బంగారం చేసి యిస్తాం. సంగోరు ధర్మఖర్చు చేసి సంగోరు తిను లేకుంటే తలపగిలిపోతుంది.” అని చెప్పానంటాడు. అక్కడకు వచ్చిన హెడ్డు కానిస్టేబును కూడా తన మాటల గారిడిలో ముంచెత్తుతాడు. లూబ్ధావధాన్లు వివాహం చేసుకున్న పిల్ల పరారీ అయిపోయిందని చెప్పితే అంజనం వేసి చూపిస్తానంటాడు.

ఈ పాత్ర ద్వారా మాయా సిద్ధులను దొంగ బాబాలను నమ్మి ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారు, ప్రజల బలహీనతలతో దొంగస్వాములు ఏ విధంగా ఆడుకుంటున్నారో గురజాడ వారు చూపించారు. ఈనాటి కాలంలో కూడా ప్రజలు దొంగ స్వామీజీలను నమ్మడం మనం చూస్తూనే ఉన్నాం.

హెడ్ కానిస్టేబు : ఇనస్పెక్టరు పేరు చెప్పి రామినాయుడు వద్ద పాతిక రూపాయలు వసూలు చేసిన రామప్పంతులు విషయం ఆరాతీయడంతో హెడ్ కానిస్టేబు పాత్ర ప్రవేశిస్తుంది. ఇతనికి స్వామీజీలంటే భక్తి ఎక్కువ ఇతను బైరాగితో “మా యినస్పెక్టరికి సూపరేంటు పని కావాలని ఆశుంది, తాసీల్దారికి వాడికి

 ISBN : 978-93-87540-23-1

బలవద్విరోధం వుంది. ఆ విరోధం మధ్య నన్ను కొట్టేస్తుంది." అనడంలో పై అధికారుల మధ్య చిన్న ఉద్యోగులు ఏ విధంగా నలిగిపోతారో తెలుస్తుంది. లుబ్ధావధాన్ల ఇంటి నుండి "పరారీ అయిపోయిన ఆ పిల్లదాని తండ్రి, ఆ చిన్నది అంజనంలో చూపిస్తాననన్న" బైరాగి మాటలను హెడ్డు నమ్మడంతో అతనికి సిద్ధులపై ఉండే నమ్మకం అమాయకత్వం కనిపిస్తుంది. అతని దృష్టిలో సిద్ధులు అదృష్టవంతులు, మహానుభావులు, గిరీశంతో బైరాగి అంజనం వేసి గుంటూరు శాస్త్రిని, వాడి కూతుర్నీ "పూరి యింట్లో కుక్కి మంచం మీద కూచుని యేడుస్తూన్నట్లు కనపడ్డది" అంటాడు. గిరీశం "లోకం అంతటా పూరియిళ్లు కుక్కి మంచాలు వున్నవి గదా, యే వూరని పోల్చడం ? అంటే మళ్ళీ అంజనం వేసి వూరు పేరు చెప్పిస్తానన్నారు." అంటాడు హెడ్డు దృష్టలో బైరాగి చాలా గొప్పవాడు, అతను అబద్ధమాడడు. దొంగ స్వాముల పట్ల ప్రజల బలహీనతలు ఎలా ఉంటాయో హెడ్డు కానిస్టీబు పాత్ర ద్వారా గురజాడ చూపించారు.

పూజారి గవరయ్య : గవరయ్య గొప్ప మాటకారి, హెడ్డు కానిస్టీబుతో "గురూజీ తిరస్కరణీ విద్య అవలంబించడం వలనీ నీకు కనిపించడంలేదు. మంత్ర సిద్ధి ఉండడం వలన నాకు కనబడుతున్నారు." అని, సిద్ధులూ, పిశాచాలూ, మాలాంటి మాంత్రికులకి కనబడతారు. అని మాటల గారడి చేస్తాడు. అక్కడ ఉన్న గిరీశం "డామ్ హంబగ్" హెడ్డుగారూ యిదంతా గ్రాండ్డచ్చీ ఆఫ్ బేడెన్" అని అంటే గవరయ్య "నువ్వు రెండు యింగిలీషు ముక్కలు చదువుకుని నాస్తికుడివి కాగానే మహాత్మ్యాలు పోతాయనుకున్నావా యేవిటి ? సిద్ధుల్ని నిందిస్తే బుర్ర పగుల్తుంది అంటాడు. లుబ్ధావధాన్లు సాక్ష్యం చెప్పమంటే "అవధాన్లు గారు పెళ్లాడినది కామినీ పిశాచం. "అదిమనిషీ, గోడ గెంతి పారిపోయింది." అని నేను అబద్ధపు సాక్ష్యం చెప్పానంటే మరి మంత్రం అన్నది నాకు మళ్ళీ పలుకుతుందా? నా వొంతు ఆ గిరీశాన్ని సాక్ష్యం పలకమను" అని చెప్తాడు.

ఈ పాత్ర ద్వారా కూడా కొంతమంది అమాయకపు ప్రజలను అంధ విశ్వాసాల ద్వారా ఏ విధంగా మోసం చేస్తారో చూపించారు. కన్యాశుల్కం నాటకంలో పాత్రలు ఆనాటి సమాజాన్నే కాదు, ఇన్నేళ్ళు గడిచినా నేటి సమాజాన్ని కూడా అద్దం పడుతున్నట్లుగా ఉంటాయి. ఇందులో గురజాడ వారు ప్రతీపాత్రకు ఒక ప్రత్యేకత చూపించడం విశేషం.

**ఉపయుక్త గ్రంథ సూచీ**

"గురజాడ సాహిత్య సర్వస్వం" – తెలుగు అకాడమి, హైదరాబాద్

* * *